



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం 19 అక్టోబర్ 2025
పేజీలు 8


# షో"కేసు"గాళ్ళకి చెంప చెల్లు...




**అన్నం పెట్టే వారి కంటే ప్రస్తుత సమాజంలో సున్నం పెట్టే వారే ఎక్కువ. అంటే మంచి చేయడం మానేసి చెడు ఎలా చేయాలో అని ఆలోచించే వారే అధికంగా ఉన్న సమాజంలో నేడు జీవిస్తున్నాం. ఈ విషయంలో ఏ రంగానికి ఈ మాట తీసిపోదు. ముఖ్యంగా రాజకీయాలలో అయితే పక్కనే ఉంటూ వెన్నుపోటు పొడవడం, సొంత పార్టీ అయినా తమ స్వార్థం కోసం తమకు అవకాశం దక్కకపోతే ఇబ్బందులకు గురి చేయడం తరచుగా చూస్తూ ఉంటాం. అయితే గడిచిన మూడు రోజుల్లో గా టిడిపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా రాజంపేటలో నిర్వహించిన మండల స్థాయి పదవుల ఎంపికలలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ రాజకీయ చాతుర్యం ముందు షో"కేసు "గాళ్ళ పాచికలు పారలేదని స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకు ఉదాహరణ ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవాలే అధికంగా కావడం.**

- ఏకగ్రీవంగా టిడిపి మండల కమిటీ ఎన్నికలు
- విభేదాలు రెచ్చగొట్టాలనుకున్న పారని పాచికలు
- ఇన్నాళ్లు ఒక ఎత్తు... ఇప్పుడు ఒక ఎత్తు అంటున్న తెలుగు తమ్ముళ్లు
- ఏకగ్రీవాలకి తోడైన చమర్తి చాణక్యం
- ఒక్కతాటిపైకి రాజంపేట టిడిపి క్యాడర్
- చిచ్చు పెట్టాలనుకున్న వారికి కడుపు మంట మిగిల్చిన టిడిపి సంస్థాగత ఎన్నికలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రాజకీయాలలో పార్టీ కోసం పనిచేసే వాళ్ళ కంటే పార్టీని అడ్డం పెట్టుకొని బతికే వాళ్లే ఎక్కువ. ఇటీవల కాలంలో రాజంపేట నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా నాయకుల మధ్య కార్యకర్తల మధ్య కొందరు చిచ్చు పెడుతూ వారి పబ్బం గడిపేందుకు పార్టీ నే బలి పశువులు చేశారు. అయితే ఈ బిల్డప్ బాబాయ్ ల మోసాలను పసిగట్టలేని అనేకమంది నాయకులు నిలువునా మోసపోయి రాజంపేట నుండి తిరుగుటపా కట్టేశారు. అయితే ఈసారి మాత్రం పాపం ఆశ నిరాశ అయ్యి కొందరికి కడుపు ఉబ్బరించి మరి ఎన్ని మాత్రలు వేసుకున్న ఉబ్బరం తగ్గని విధంగా టిడిపి సంస్థాగత ఎన్నికలు ప్రశాంతంగా జరగడం, ఒకవేళ చిన్న చిన్న సమస్యలు ఉంటే రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు చాకచక్యంగా అందరితో మాట్లాడి ఏకగ్రీవాలకు ఒప్పించి మరి పార్టీని ఏకతాటిపై ముందుకు నడిపించడంతో పాపం బిల్డప్ బాబాయ్ ల నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్లు పరిస్థితి మొదలైంది. రాజంపేట నియోజకవర్గ పరిధిలో వీరబల్లి, సుండుపల్లి, రాజంపేట పట్టణం, రాజంపేట రూరల్, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు ఉండగా ఇందులో ఆరుగురు అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. అయితే సుండుపల్లి మండలంలో కూడా ఆశావాహులు ఎక్కువగా ఉండడం, అందరూ పార్టీకి ముందునుంచిపనిచేస్తూఉండడంతో అందరి ఆకాంక్షలకు అనుగుణంగా సుండుపల్లి మండలంలో అధ్యక్ష పదవి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు.

**ఒక్కతాటిపైకి టిడిపి క్యాడర్ :** రాజంపేట నియోజకవర్గంలో సంసాగత ఎన్నికల మిగతా 2లో

## రోడ్డుకు మరమ్మత్తులు...ప్రజలకు ఉపశమనం

### రూపానంద రెడ్డి సొంత నిధులతో ఇబ్బందులకు చెక్





**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట చిట్వేలి రహదారిలోని పోలీస్ స్టేషన్ వద్ద వర్షానికి దారుణంగా తయారైన రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రజలకు ఉపశమనం కలిగించారు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ రహదారిలో మిగతా 2లో

## టపాసుల దుకాణం ఎక్కడ పెట్టాలి

### ఒకవైపు బురద మరోవైపు వర్షం నానా తిప్పలు పడుతున్న దుకాణదారుడు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** టపాసుల దుకాణదా రులకు కష్టాలు వచ్చి పడ్డాయి ఎప్పుడు పెట్టి స్థలంలో ఏర్పాటు చేసుకోమని అధికారులు సూచించిన విధానాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ ముందుకు వెళుతున్న టపాసుల అంగడి ఏర్పాటు చేస్తున్న దుకాణదారులు ఒకవైపు వర్షం మరోవైపు బురద దుకాణాలు ఎక్కడ పెట్టాలని నానా తిప్పలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పండుగ దగ్గరికి వస్తుందన్న హడావిడిలో సొంత నిధులతో దుకాణదారులు అందరూ కలిసి ఏటిలోని కలస రాయి తోలించుకుని జెసిపి సహాయంతో బురద ఉన్నచోట తయారు చేసుకుంటూ తాత్కాలిక చెడ్లను ఏర్పాటు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఒకవైపు పోలీసుల నిబంధనలు అగ్నిమాపక అధికారుల నిబంధనలు పాటిస్తూ ఏర్పాటు చేయవలసిన మిగతా 2లో

# షో''కేసు'' గాళ్ళకి చెంప చెల్లు...

సందర్భంగా నాయకులు కార్యకర్తల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నించిన ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఎందుకంటే కొందరు వ్యక్తులు కావాలని రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం కాకుండా తీసుకునే చర్యలు చూసి చూసి నాయకులు, కార్యకర్తలు కూడా విసిగిపోయి ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నచిన్న మనస్పర్ధలను పక్కనపెట్టి ఒక్కతాటిపై వచ్చి రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేసి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని నిశ్చయించుకోవడంతో చమర్తి సారథ్యంలో పార్టీ గెలుపే లక్ష్యంగా సంస్థ గత ఎన్నికలతో పాటు కమిటీలలో కూడా సామాజిక న్యాయం పాటిస్తూ ప్రశాంతంగా మూడు రోజులు పాటు జరిగిన మండల స్థాయి టిడిపి ఎన్నికలు అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ముగిసాయి.

**మంచి జరగాలంటే సమైక్యంగా ఉండాలి :** మంచి జరగాలంటే టిడిపి క్యాడర్ అంతా ఒక్క తాటిపైకి వచ్చి సమైక్యంగా ఉండాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఇచ్చిన పిలుపుమేరకు అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయస్సు కోసం ఏకతాటి పైకి వచ్చారు. మండల స్థాయిలో పదవులు పొందలేని వారు నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో కూడా పదవులు పొందే అవకాశం ఉండడం, రానున్న స్థానిక, సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా టిడిపి జెండా ఎగరవేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలుగు తమ్ముళ్లకు మంచి మనసున్న అసలైన టిడిపి నాయకుడు చమర్తి జగన్మోహన్ రాజు దొరకడం, ప్రతి విషయాన్ని ఎంతో ఓపికగా వింటూ భవిష్యత్తు పై భరోసా ఇస్తుండడంతో రాజంపేట సంస్థ గత ఎన్నికల్లో కొందరు పెట్టాలనుకున్న చిచ్చు తుస్సుమంది. మొత్తానికి అటు అధిష్ఠానం, ఇటు టిడిపి ఇన్చార్జ్ ఎంతో సమన్వయంతో రాజంపేట సంస్థాగత ఎన్నికలు అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ప్రశాంతంగా ముగించారు.

**రాజంపేట నియోజకవర్గంలో ఆరు మండలాల టిడిపి ఎన్నికలు ప్రశాంతం :** నందలూరు మండల టిడిపి అధ్యక్షుడిగా జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, కో క్లస్టర్ చుక్క యానాది,ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షునిగా గజ్జల నరసింహారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఈశ్వరయ్య ,కో క్లస్టర్ సుబ్బరాయుడు,వీరబల్లి టిడిపి మండల అధ్యక్షునిగా ముద్దనూరు భానుగోపాల్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ చలపతి, సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షునిగా రాజశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జిలు రాజశేఖర్ నాయుడు , శివ శంకర్ రెడ్డి,రాజంపేట టౌన్ టిడిపి మండల అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి రెడ్డయ్య నాయుడు, లింగాల శ్రీను,రాజంపేట రూరల్ టిడిపి అధ్యక్షుడు మేడికొండ రవి నాయుడు క్లస్టర్ ఇన్చార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్ల నాయుడు కో క్లస్టర్ గా కామినేని సతీష్,సుండుపల్లె మండల టిడిపి అధ్యక్షుడిగా త్రిముఖ పోటీ కల్లె రెడ్డప్ప, మాలేపాటి శివరామనాయుడు, చప్పిడి రమేష్ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి మోహన్ బాబు నాయుడు, కో క్లస్టర్ ఎల్వి రమణ లు ఎంపికయ్యారు.

## టపాసుల దుకాణం ఎక్కడ పెట్టాలి

దుకాణాల పట్ల ఎలాంటి విధానాలను పాటిస్తారు వేచి చూడాలని ప్రజలు అంటున్నారు. ఇవన్నీ చేస్తే ప్రజలపై అధిక భారాన్ని మోపుతారేమోనన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రామాణికంగా నిర్ణయించిన ధరలకు టపాసులు ప్రజలకు అమ్మితే బాగుంటుందని అక్కడ పరిస్థితిని చూసిన ప్రజలు చెప్పే పరిస్థితి ఏర్పడింది. వర్షం ఉన్న కారణంగా దుకాణాల దగ్గర భద్రతాపరమైన ఏర్పాట్లను కూడా చూసుకోవాలని ఆయా దుకాణదారులకు పోలీసులు ప్రత్యేకంగా సూచించారు.

## ఎర్ర తోటకూర గుండె ఆరోగ్యానికి ఉపశమనం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఎర్ర తోటకూర తింటే ఆరోగ్యానికి గుండెకు చాలా ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు. ఈ తోటకూర తినడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందనిచెబుతున్నారు.అదేవిధంగాఆరోగ్యంలోభాగంగా రక్తపోటును నియంత్రించేశక్తిదీనికిఉందనిచెప్పారు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యాన్నిమెరుగుపరుస్తుందని అంటున్నారు.ఇంకారక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లోఉంటాయని తెలిపారు.ఈ ఎర్రతోటకూరకంటి ఆరోగ్యానికి,ఎము క లు ఆరోగ్యంగాఅలాగేరక్తహీనతసమస్యలుఉండవనినిపుణులు తెలియజేస్తున్నారు.

## త్వరలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆఫీసును సంజయ్ గాంధీ డిగ్రీ కాలేజ్‌లో షిఫ్ట్ కోసం తనిఖీలు




**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మరియు మదనపల్లి రోడ్డులో ఉన్న సంజయ్ గాంధీడిగ్రీ కాలేజీ ఆవరణంలో ఉన్న కొత్తగా ఖాళీగా ఉన్న సముదాయమును జిల్లా ప్రధాన జిల్లా జడ్జి శ్రీమతి అరుణ సారిక శనివారం తనిఖీ చేయడం జరిగినది. అక్కడ వసతులపై ఆరా తీశారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆఫీసును ఇక్కడికి షిఫ్ట్ చేయడం గురించి కాలేజీలో తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి ఏ మహేష్ ,జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎమ్మెస్ భారతి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్ న్యాయవాదుల భారత అధ్యక్షులు బీసీ పురుషోత్తం రెడ్డి సెక్రటరీ చంద్రశేఖర్ ఇతర సీనియర్ న్యాయవాదులు, రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ , పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి, ఎంపీడీవో శివశంకర్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారు,పీలేరుఅర్బన్‌సిఐ యుగంధర్ , ఎస్ఐ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నడ కళామతల్లి ఒడిలో రైల్వే కోడూరు బిడ్డ అభినందించిన కర్ణాటక లెజెండరీ యాక్టర్ శివరాజ్ కుమార్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం సీనియర్ వైయస్సార్ నాయకులు వైయస్ అన్వర్ భాష మనవడు, ఎంపీటీసీ రౌఫ్ కుమారుడు ఫర్దిన్ అహ్మద్ కన్నడ చలనచిత్రంలో హీరో స్థానం పొందారు. చిన్న వయసు నుంచి నటన మీద తన ఆసక్తి వలన ఈ చోటు లభించింది.దిగులుపుర అనే థ్రిల్లర్ మూవీ ముహూర్తం ఘనంగా బెంగళూరు కంఠీరవ స్టూడియోలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు కర్ణాటక చిత్ర నటీనటులు, పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది.







## సయ్యద్ తాహీర్‌కు స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న సయ్యద్ జిక్రియ, సయ్యద్ మెహతాజ్ బేగం కుమారుడు సయ్యద్ తాహీర్ శనివారం 2025 అక్టోబర్ పదివ తేదీన జరిగిన ఆర్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కడప యోగివేమన యూనివర్సిటీలో నిర్వహించిన రోడ్ రేస్, మున్సిపల్ స్టేడియంలో జరిగిన రింగ్ రేస్ ల్లో కనబరిచిన ప్రతిభ ఫలితంగా మొదటి రింగ్ రేస్‌లో గోల్డ్ మెడల్, రెండవ రింగ్ రేస్ లో సిల్వర్ మెడల్ ను సాధించినందుకుతాహీర్‌తల్లిదండ్రులువారిబంధువులుఆనందంగాఉందని కొనియాడారు.తాహీర్ కష్ట పడిన దానికి ప్రతి ఫలం దక్కిందని వారు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు.ఈసందర్భంగాకోచ్అయినటువంటిరెహమతుల్లా కు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు.

## రోడ్డుకు మరమ్మత్తులు...ప్రజలకు ఉపశమనం

వెళ్లాలంటేనే ప్రజలు అల్లాడిపోతున్నారు. అయితే మొదటి వరకు భారీ గొంతలతో దర్శనం ఇచ్చిన ఈ ప్రాంతంలో గుంతలను పూడ్చే క్రమంలో మట్టిని తరలించి ఇబ్బందులు లేకుండా చూశారు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షంతో పూర్తిగా బురదమయమై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితుల్లో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ఎటువంటి ఇబ్బందులు లేకుండా కావలసిన మరమ్మత్తులు చేసి ప్రజల రవాణాకు సహకారం అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్ అండ్ బి పరిధిలో ఉన్న ఈ రహదారిని తాత్కాలికంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇన్చార్జి ఆదేశాలతో మరమ్మతులు చేస్తున్నామని, త్వరలోనే పూర్తిస్థాయిలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును సిమెంట్ రోడ్డు గా మార్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని వారు తెలియజేశారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్''పై అవగాహనాత్మక గెస్ట్ లెక్చర్ కార్యక్రమం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నేషనల్‌సర్వీస్‌స్కీమ్‌సంయుక్త ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అనే అంశంపై ఒక ఆలోచనాత్మక గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో పీహెచ్డీ పొందిన అత్యంత పిన్న వయస్కుడైన చార్టర్డ్ అకౌంటెంట్ డా. సి.ఏ. అశోక్ కుమార్ ప్రధాన వక్తగా హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ, "జీఎస్టీ కేవలం పన్ను విధానం మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సంస్కరణ. పౌరులు



జీఎస్టీ విధానాన్ని అర్థం చేసుకొని సక్రమంగా పాటిస్తే దేశ ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుంది, పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుంది," అని అన్నారు. ఆయన భారతదేశంలో జీఎస్టీ పరిణామక్రమం, ఒకే పన్ను విధానం వల్ల వ్యాపార సౌలభ్యం పెరగడం, మరియు డిజిటల్ పన్ను విధానాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.అశోక్ కుమార్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ , రివర్స్ ఛార్జ్ మెకానిజం , కాంపోజిషన్ స్కీమ్, డిజిటల్ ట్యాక్స్ ఫైలింగ్, స్టార్ట్‌అప్‌లకు లభించే పన్ను ప్రయోజనాలు, మరియు పన్ను పొదుపు వ్యూహాలు వంటి ముఖ్య అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. జీఎస్టీ ద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, చిన్న వ్యాపారాలకు లభించే రాయితీలు దేశ ఆర్థిక సుస్థిరతకు దోహదం చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని జీఎస్టీ రిజిస్ట్రేషన్, పన్ను మినహాయింపులు, మరియు



ఆన్‌లైన్‌రిటర్న్‌ఫైలింగ్‌ప్రక్రియపై ప్రశ్నలు అడగగా, ఆయన ప్రతి ప్రశ్నకు ఆచరణాత్మక సమాధానాలు ఇచ్చి ఆర్థిక సాక్షరత పట్ల ఆసక్తి రేకెత్తించారు.ఈ కార్యక్రమానికి అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) విభాగాధిపతి డా. టి. నవనీత, అలాగే విభాగ ఫ్యాకల్టీ సభ్యులు మరియు ఎంబీఏ విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులపై శిక్షణా కార్యక్రమం

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం లోనిగ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల (ఓఎస్ఆర్) నిర్వహణ మరియు మెరుగుదలపై ఒక ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల నుండి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్పంచ్లు హాజరయ్యారు.ఈ శిక్షణా శిబిరం యొక్క ప్రధాన లక్ష్యం, గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయం సమృద్ధి కోసం సొంత ఆదాయ వనరులను ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలో, వాటి నుండి ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలో ఈ అధికారులకుతర్ఫీదుఇవ్వడం.శిబిరంలో పంచాయతీ భూములు, షాపులు, మార్కెట్లు వంటి వనరుల నుండి రాబడిని పెంచే మార్గాలు, ఆదాయం వసూలు చేయడంలో సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ పద్ధతులను ఉపయోగించి పారదర్శకతను నిర్ధారించడంవంటి అంశాల పైన వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాన శిక్షణ అధికారి "గ్రామ పంచా యతీల ఆర్థిక బలం వాటి సొంత ఆదాయంపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది. ఈ శిక్షణ ద్వారా మీరందరూ మీ మీ గ్రామాలలో ఆదాయ వనరుల పరిపాలనలో కొత్త పద్ధతులను అమలు చేయగలరని మేము నమ్ముతు న్నాము" అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం యొక్క 'గ్రామ స్వరాజ్'డిజిటల్ఇండియా'లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేదిశగాఇలాంటిశిక్షణాకార్యక్రమాలు మరిన్ని నిర్వహించబడతాయని మండల అధికారి తెలిపారు. ఏవో శ్రీధర్ రెడ్డి .ముత్తయ్య పంచాయతీ కార్యదర్శులుఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బావ,బావమరిది అనుబంధాన్ని ప్రతిబింబించే చిత్రం 'విధాత'

**- వర్తమాన కాలంలో ఆణిముత్యం విధాత చిత్రం- మదనపల్లి నుండి ఫిల్మ్ ఛాంబరులో చిత్రం రిజిస్ట్రేషన్ - ఏబిసి ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు సిద్ధం**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బావ,బావమరిది అనుబంధాలకు అద్దం పట్టే చిత్రం విధాత. వర్తమాన కాలంలో ఆణిముత్యం విధాత చిత్రం .నటినటుల సహజ నటనకు ప్రతిబింభంగా నిలిచి వెండితెరపై కుటుంబ సభ్యులందరితో ప్రశాంతగా చూడదగిన చిత్రం విధాత.శరవేగంగా ప్రివ్యూ షోకు సిద్ధమవుతు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏబీసీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో మణికంఠ రాజేంద్ర దర్శకత్వంలో రచయిత సురేష్ అప్పలభట్ల పర్యవేక్షణలో ఈ చిత్రంరూపొందింది.మదనపల్లిచరిత్రలో మొదటి సారిఏబిసిప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు సిద్ధం కావడంతోపాటు, రాష్ట్రంలో అన్నివైపులావిస్తృత ప్రచారానికి ప్రత్యేక కార్యాచరణ చిత్ర నిర్మాత చేపట్టారు.ఇందులో భాగంగా సిని పరిశ్రమకు చెందిన పలువురు ప్రచారానికి ముందుకు వచ్చారని వినికిడి.అంతేకాకుండా వేరే భాషలో డబ్బింగ్ చేసి ఇతర రాష్ట్రాల్లో విడుదల చేయడానికి పలువురు ముందుకు వచ్చారనే ప్రచారం జోరుగా సాగుతోంది.సుమారు 40 రోజులుపాటు ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని,హైదరాబాద్ నందు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా పూర్తి చేసుకుని,ప్రీ రిలీజ్ ఫంక్షనుకు చిత్ర యూనిట్ సిద్ధం అవుతోంది.భారీ అంచనాల నడుమ జనరంజకమైన సినిమాను ప్రేక్షక దేవుళ్ళు ఆశీర్వదించి ఆదరిస్తారని గట్టి విశ్వాసంతో దర్శక, నిర్మాతలు వున్నారు.ఈ చిత్రం ద్వారా మొదటిసారి దర్శకులుమణికంఠరాజేంద్రచలనచిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. అలాగే డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మొదటి సారి నిర్మాతల మండలిలో సభ్యత్వం పొందడం ,నటుడిగా, సభ్యత్వం తీసుకున్నారు.అలాగే విధాత చిత్రాన్ని రిజిస్టర్ చేయించడం జరిగింది.మదన పల్లితో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంది.చిత్ర నిర్మాణంలో ఎక్కడ రాజీపడ కుండ నిర్మాత అన్ని జాగ్రత్తలు తీసుకు న్నారు.ఈ చిత్రంలో వీధి పోరాటాలు,అశ్లీల నృత్యాలు, చౌకబారుడైలాగ్స్ రౌడీలను, స్మగ్లర్లను, విలన్స్ ను హీరోలుగా చుపిస్తున్న సన్నివేశాలు కాకుండా, అందుకు భిన్నంగా మండుటెండల్లో సైతంపన్నీటి జల్లుకురిపించే విధంగా ఈ సినిమాను ప్రేక్షకులు సంతోషంగా చుడవచ్చునన్న సందేశం అందిస్తోంది. ఒక మంచి కథతో తీసిన సినిమా విధాత అని ప్రేక్షక దేవుళ్ళు భావించి ఆదరించే విధంగా సినిమా ముందుకు సాగుతుంది.ఈ సినిమాలో నటినటులు నుండి దర్శకుడు అనుకున్న విధంగా సీన్ వచ్చేలా రాబట్టడంలో అడుగడుగునా మణికంఠరాజేంద్రప్రతిభఈచిత్రంలో కొట్టొచ్చి నట్టుగాకన్పిస్తుంది.సురేష్అప్పలభట్ల మాటలు, పాటలుఈసీనిమాలోహైలెట్‌గా నిలిచాయి. ఏవిధంగా చూసినా జాతీయస్థాయి అవార్డుకు నామినేట్ అయ్యేవిధంగా ఈ "విధాత" జనరంజక చిత్రంగా నిలిచిపోతుందనడంలో అతిశయోక్తి లేదు.




# అయ్యప్పస్వామిని దర్శించుకున్న టిడిపి నేత సుకుమార్ బాబు

**- ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించిన విశ్రాంత డీఎస్పి**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శబరిమలలో వెలసిన హరిహరసుత అయ్యప్ప స్వామిని శనివారం పుంగనూరు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నేత,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పి సుకుమార్ బాబు దర్శించుకున్నారు.ఇందులో భాగంగా స్వామివారికి ఇరుముడి చెల్లించి తన మొక్కులు తీర్చుకు న్నారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లా డుతూ అయ్యప్ప స్వామి దర్శనం అద్భుతంగా జరిగిందని, మణికంఠుడి దర్శనం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన న్నారు. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం పాలన అద్భుతంగా సాగుతోందన్నారు.కూటమి పాలనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి,తద్వారా సుభిక్షంగా మారాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.శబరిమలలోని అయ్యప్పస్వామి దేవాల యం దేశంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఖ్యాతి గడించిందన్నారు.స్వామివారి దర్శనానికి దేశం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారన్నారు.తాను సైతం అయ్యప్ప స్వామి అంటే తనకు అపారమైన భక్తిఅని,ఆయన దర్శనానికితానుతరచూవస్తుం టాన న్నారు. అయ్యప్ప ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతో షాలు, ఆయురారోగ్యాలతో జీవిం చాలని ఆకాంక్షించారు.

# టపాసులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఫైర్ ఆఫీసర్ విజయ్ కుమార్

**దీపావళి బాణసంచా విక్రయాలు, నిల్వలపై నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రాబోయే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకునేందుకు వీలుగా, శుక్రవారం కఠిన నిబంధనలను ప్రకటించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ముఖ్య నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సినవిబాణసంచా తయారీ, నిల్వ,విక్రయించే దుకాణాలు/గోడౌన్లకు సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరి. నిల్వలపై, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై . విక్రయాలు జనవాసాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలకు దూరంగా, అధికారులు సూచించిన సురక్షిత ప్రదేశాలలోనే జరగాలి. దుకాణాల మధ్య కనీస దూరం పాటించడం తప్పనిసరి. ప్రతి విక్రయ కేంద్రం వద్ద తప్పనిసరిగా అగ్ని నిరోధక సిలిండర్లు, బకెట్లలో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచు కోవాలి. బాణసంచా ఉన్న ప్రదేశాలలో సిగరెట్లు తాగడం, మండే స్వభావం ఉన్న వస్తువులను (పెట్రోల్, అగ్గి పెట్టెలు)అనుమతించరాదు. 18 సంవత్స రాలలోపు పిల్లలను బాణసంచా విక్రయాలు లేదా తయారీ పనుల్లో ఉంచుకోరాదు.పటాకులు కాల్చేటప్పుడు చిన్నపిల్లలకు పెద్దవాళ్లు పక్కన ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గడ్డివాములు, పశువుల పాకలు,పెట్రోల్‌బంక్‌లదగ్గర పటాకులు కాల్చవద్దు. పటాకులు కాల్చేటప్పుడు కాటన్ డ్రెస్సులు (నూలు దుస్తులు) మాత్రమే ధరించాలి. బాణసంచా అక్రమ విక్రయాలులేదానిల్వలకుసంబంధించిన సమాచారం తెలిస్తే, వెంటనే డయల్ 100 లేదా 112 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయండి. సమాచారం ఇచ్చినవారివివరాలుఅత్యంతగోప్యంగా ఉంచబడతాయన్నారు. ప్రజలందరూ నిబంధనలు పాటించి, ప్రమాదరహితదీపావళిజరుపుకోవాలనిఫైర్ ఆఫీసర్ విజయకుమార్‌కోరారు.అనుమతులులేకుండా, నిబంధనలకువిరుద్ధంగా,అక్రమంగా టపా సులు నిల్వ ఉంచినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవు

# దీపావళి సందర్భంగా దుకాణాలను ప్రారంభిస్తున్న చమర్తి



**నందలూరు మేజర్‌న్యూస్ :** ప్రజలు ఆనందంగా దీపావళిని జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో దీపావళి వెలుగులు వెలగాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట నియోజకవర్గం నందలూరు లో దీపావళి టపాసుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి సమయంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ఆనందంగా పండుగ జరుపుకోవాలని, అలాగే టపాసులు పేల్చే సమయంలో పిల్లలను జాగ్రత్తగా తల్లిదండ్రులు చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ దీపావళి జీవితాలలో అంధకారాన్ని పోగొట్టుకొని వెలుగుల్లో జీవించేలా ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్, మదన మోహనపురం సర్పంచ్ యానాది, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గంధం గంగాధర్, గంట గోపి, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, నందలూరు నీటి సంఘం ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, ఎస్సీ సెల్ నాయకులు జ్యోతి శివ, నీలిపల్లి రెడ్డయ్య, నందలూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గంగాధర్, తేజల ఆనంద్, రెడ్డి శేఖర్, రమేష్, నారపు శెట్టి శివ, రాజా, మా భాష, గణేష్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణ స్వచ్ఛ ఆంధ్రను సాధిద్దాం

**డిపిఓ రాధమ్మ**




**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ తెలిపారు. శనివారం సంబేపల్లిలో స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాన్ని వేయకుండా చూడాలన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పొందవచ్చు అన్నారు. పొడి చెత్త తడి చెత్తను వేరు చేసి చెత్త బండి వచ్చిన సమయంలో వారికి అందజేయాలన్నారు. తద్వారా ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర సాధన కొరకు దోహదపడతామన్నారు ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలునాటినీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవీంద్ర నాయుడు ఇంచార్జ్ ఎంపీడీవో షేక్ కలిముల్లా బేగం మాజీ సర్పంచ్ గోపాల్ ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు మాలాధారణ భక్తులకు అన్నసంతర్పణ

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** అయ్యప్ప గోవింద మాలాధారణ భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం మండల కేంద్రంలోని విరూపాక్ష చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయంతో మాలాధారణ భక్తులకు మధ్యాహ్నం అన్నసంతర్పణ భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. శనివారం భక్తులకు అన్న సంతర్పణ భిక్ష మన్నూరి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులచే అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. కావున అయ్యప్ప గోవింద మాలాధారణ స్వాములు ప్రతిరోజు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని భక్తులు పాల్గొన్నారు



# మిట్స్ యూనివర్శిటీలో డిజిటల్ టెక్నాలజీ,సైబర్ భద్రతపై అతిథి ఉపన్యాసం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) ఐఈఈఈ సహకారంతో సైబర్ సెక్యూరిటీ విభాగం వారు భారతీయ సాంకేతిక కేంద్రాలను అనుసంధానించడంలో డిజిటల్ టెక్నాలజీలు మరియు సైబర్ భద్రతా సమస్యలు అనే అంశంపై శనివారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా థాయిలాండ్‌లోని చియాంగ్మాయి విశ్వవిద్యాల యంలోని కంప్యూటర్ సైన్స్ ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ డిజిటల్ ఇన్నోవేషన్‌లో ప్రొఫెసరుగా ఉన్న డాక్టర్ ఆర్.శివశంకర్ పాల్గొన్నారు.ఈ సంద ర్భంగాఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న డిజిటల్‌టెక్నాలజీలపాత్రనువిద్యార్థులకు వివరిం చారు.భారతదేశంలో డిజిటల్ టెక్నాలజీల వేగవం తమైనవృద్ధిదేశాన్నిఆవిష్కరణ మరియు సాంకేతికత ఆధారిత పురోగతికి ప్రపంచ కేంద్రంగా మార్చిం దని,ఇండియాలోని ముఖ్య నగరాలైన బెంగళూరు, హైదరాబాద్,పూణే,చెన్నై మరియు నోయిడా వరకు దేశవ్యాప్తంగాబహుళసాంకేతికకేంద్రాల ఆవిర్భావం తో భారతదేశం దాని ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమల ,విద్యాసంస్థలకుశక్తినిచ్చే కొత్త డిజిటల్ కనెక్టివిటీని ఎంతో అభివృద్ధికి నాందన్నారు.డిజిటల్ పరివర్తన సైబర్ భద్రత,డేటా రక్షణ మరియు మౌలిక సదుపాయాల స్థితిస్థాపకతకు సంబంధించిన తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుందని వాటిపై విద్యార్థులు దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. భారతదేశసాంకేతికకేంద్రాలను అనుసంధానిం చడంలో,బలమైన సైబర్ భద్రతా చొరబాట్ల అవసరమని,డేటా గోప్యతా ఉల్లంఘనలు,ఫిషింగ్ దాడులు, రాన్సమ్‌వేర్,ఇన్‌సైడర్ బెదిరింపులు మరియు ఐఓటి దుర్బలత్వాలు వంటి సమస్యలు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలను సవాలు చేస్తూనే ఉన్నాయన్నారు. భారతదేశ సాంకేతిక కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం మరియు విశ్వసనీయతతో ఉండటానికి,భద్రతతో ఆవిష్కరణ ను సమతుల్యం చేయడం చాలా అవసరమని ,గోప్యత లేదా భద్రతను రాజీపడకుండా డిజిటల్ కనెక్టివిటీ స్థిరమైన వృద్ధిని పెంపొందిస్తుందని నిర్ధారించుకోవడానికి సైబర్ రక్షణ విధానాలలో అవగాహన,శిక్షణ మరియు నిరంతర పరిశోధన కీలకమనివిద్యార్థులకువివరించారు.ఈ కార్యక్రమం లో,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్.ఎస్.వి.ఎస్ గంగాదేవి మరియు కో-ఆర్డినేటర్ టి.నిరంజన్ బాబు పాల్గొన్నారు.



# నేటి సమాజానికే ఆదర్శం ఆ ఉపాధ్యాయురాలు

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఉర్దూ టీచర్ "చింత గింజల శశాంకా"ను ఘనంగా సత్కరించిన తల్లిదండ్రులు,సంక్షేమ సంఘాలు

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** డీఎస్సీ నియామకాల ద్వారా ఆరు సంవత్సరాల తరువాత చిట్వేలి ఉర్దూ పాఠశాలకు విచ్చేసిన ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయు రాలు చింతగింజల శశాంకాకు ,విద్యార్థుల తల్లిదండ్రులుసంక్షేమ సంఘాల ప్రతినిధులు శనివారం,ఘనంగాసత్కరించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఈశ్వరయ్య, పాల్గొన్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ మాట్లాడుతూ పాశ్చాత్య భాషల వైపు మొగ్గు చూపుతున్న నేటి సమాజంలో, ఉర్దూ భాష పై మక్కువతో ఉర్దూ మాధ్యమం చదివి డీఎస్సీలో పరీక్షలో ప్రతిభను చాటి ఉర్దూ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన కుమారి శశాంకా సమాజంలో ఆదర్శంగా నిలుస్తారని, పేరెంట్స్ కమిటీ తరఫున మరియు స్థానికుల తరఫున ఆమెకు అభినందనలు తెలియజేశారు. ముఖ్య అతిథిగాపాల్గొన్నఎంఈఓఈశ్వరయ్య మాట్లాడుతూ ఉర్దూ టీచర్ శశాంక లాంటి వారిని చూసి ఇత రులు ఆదర్శంగా ఉండాలని, ఉర్దూ పాఠశాల మూత పడిపోతున్న తరుణంలో ఉర్దూ మాధ్యమ



ఉపాధ్యాయుల కొరకు, పాఠశాల విద్యార్థుల సంఖ్య తగ్గకుండా కృషిచేసి, టీచర్ల భర్తీ కొరకు నిరంతరం తమ కార్యాలయానికి వచ్చి విన్నవించు కుండే విధానం మరియు మండలంలోని టీచర్ల కొరత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంలో సహకరించిన గాడి ఇంతియాజ్ ను అభినందిస్తూ పలువురు హర్షం వ్యక్తం చేశారు.తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక యువకులు కలిసి, ఎంఈఓ ఈశ్వరయ్య, ఉర్దూ టీచర్ శశాంక లకు ఘనంగా సత్కరించి, పిల్లలందరికీ పండ్లు మరియు మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాల అభివృద్ధి పరంగా ఎలాంటి సహకారాలు కావాలన్నా తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని, ఉర్దూ టీచర్ శశాంకను తమ ఇంటి ఆడపడుచుల చూసుకుంటామని ఈ సందర్భంగా తెలియ జేశారు.ఈకార్యక్రమంలోసీనియర్ ఉపాధ్యాయులు దొండ్లవాగు శ్రీనివాసులు, కామాటం వెంకటేశ్వర్లు, సి.ఆర్.పి చంద్ర, పాఠశాల కమిటీ ఛైర్మన్ షేక్ షబానా, పఠాన్ షాతీరా, ముస్లిం సంక్షేమ యువకులు షేక్ షబ్బీర్ భాష, షేక్ రియాజ్ భాష, మహమ్మద్ ఇలియాస్, షేక్ సాదిక్ అలీ, మహమ్మద్ అష్వాక్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి 2.0 సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం

## మోటార్ వెహికల్ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ






**పీలేరు మేజర్‌న్యూస్ :** జి.ఎస్.టి 2.0 సంస్కరణ లపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మోటార్ వెహికల్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీకి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమారి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై కోటపల్లి క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. ఇందులో డీలర్లు, వ్యాపారులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా పాల్గొన్న వారికి ఉత్సాహపరచడం కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని కూడా నిర్వ హించారు. ఇందులో గెలుపొందిన వారికి హెల్మెట్లను బహుకరించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి. విజయ్ కుమారి మాట్లాడుతూ "జి.ఎస్.టి 2.0 అనేది భారతదేశపు వస్తు మరియు సేవల పన్ను వ్యవస్థలో కీలకమైన సంస్కరణలశ్రేణి.ఈ సంస్కరణలు 56వ జి.ఎస్.టి కౌన్సిల్‌సమావేశంఅనంతరం సెప్టెంబర్ 2025లో అమల్లోకివచ్చాయి.ఈ మార్పులు పన్ను నిర్మాణాన్ని సులభతరం చేయడం, అనేక అవసరమైన మరియు అధిక వినియోగ ఉత్పత్తులపై పన్ను రేట్లను తగ్గించడం, అలాగే సాంకేతికత ఆధారిత అనుసరణా వ్యవస్థలను ప్రవేశపెట్టడం వంటి లక్ష్యాలతో రూపొందించబడ్డాయి. ఇది పేద ప్రజలకు వరం లాంటిది, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు.అదేవిధంగాతగ్గినజిఎస్‌టినిగుర్తు పెట్టు కొని షాప్ యజమానులు కూడా కొనుగోలుదా రులుకు జియస్‌టి తగ్గించి వస్తువులు ఇవ్వాలని తెలిపారు.జి.ఎస్.టిఅధికారి శివయ్య మాట్లాడుతూ అధికారులు ప్రజలకు జి.ఎస్.టి 2.0 సంస్కరణల ప్రయోజనాలు,పన్ను సదుపాయాల సరళీకరణ, టెక్నాలజీ ఆధారిత సేవల గురించి వివరిం చారు.ర్యాలీద్వారా ప్రజల్లో పన్ను చెల్లింపుపై అవ గాహనపెంపొందించడంప్రధాన ఉద్దేశ్యమని నిర్వా హకులుతెలిపారు.ఈకార్యక్రమంలో వివిధ వ్యా పార సంఘాలప్రతినిధులు,డీలర్లు, యువతీ యు వకులుస్థానికప్రజలుభారీసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీనిధి పోస్టర్ల ఆవిష్కరణ..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శ్రీనిధి ఏజీఎం సంతోష్ కుమార్, ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో శ్రీనిధి పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు శ్రీనిధి రుణాల పంపిణీ, చెల్లింపులతోపాటు నెలసరి బ్యాంకు లింకేజీ రుణాల చెల్లింపులపై అవగాహన కార్యక్రమం జరిగింది. రుణాల సద్వినియోగం, మహిళా సంఘాల భవిష్యత్ ప్రణాళికల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ అమరావతి, సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మమ్మ, సంఘమిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ శాంతి భద్రతలకు ప్రతిబింబం స్కౌట్స్ అండ్ గైడ్స్



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ శాంతి భద్రతలు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతిబింబాలుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఎదుగు తారని పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఎస్సై రవికుమార్ తెలిపారు శనివారం సంబేపల్లి ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రవేశ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి స్కౌట్స్ అండ్ గైడ్స్ రేపటి పోలీస్ దేశ రక్షణలో భాగంగా సైనికులుగా ఎదుగుతారన్నారు.స్కౌట్స్‌అండ్‌గైడ్స్‌ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వంతో పాటు మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ఎక్కువ శాతం మంది విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాల న్నారు.విద్యార్థులకు క్రమశిక్షణ విధినిర్వహణ సామాజిక సేవా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ మురళి నాయక్, గైడ్ కెప్టెన్ శశికళ , పి ఇ టి షామీర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక




**పీలేరు మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా, ప్రధాన జిల్లా జడ్జి ముఖ్యఅతిథిగా శ్రీమతి అరుణ సారిక శనివారం పీలేరు సబ్ జైలును సందర్శించడం జరిగినది. ఉపకారాగారంలోపల ఉన్న ఖైదీలతో లోపల ఉన్న సౌకర్యాలను, వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు, ఆర్థిక స్తోమత లేని ఖైదీలను ప్రభుత్వం ద్వారా ఉచితంగా న్యాయవాదిని అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మరియు 11వ అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్, చిత్తూరు జిల్లా సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్‌జడ్జిశ్రీమతి ఎమ్మెస్ భారతి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్, సబ్ జైలు సూపరిండెంట్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, అన్నిటిలో రాణించాలి

– ఐసిడిఎస్ సూపర్వైజర్ల సేవలు మరువలేనివి – రైల్వే కోడూర్ సీఐ వెంకటేశ్వర్లు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముగింపు రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ,హాజరవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11 నిర్వహించడం జరుగుతుందని, అలాగే బాలికలను చైతన్య పరచడానికి బాలిక వారోత్సవాలు ఆ రోజు నుంచి 17వ తేదీ వరకు నిర్వహించడం శనివారం, ముగింపు జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా బాలికలలో చైతన్యం తీసుకుని రావడం, వారికి ప్రభుత్వం కల్పించే అవకాశాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా మండలం లోని ఉన్నత పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్, వెంకట్ రాజు పల్లి , కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలల యందు ఎనిమిదవ తరగతి , తొమ్మిదవ తరగతి ,మరియు పదవ తరగతి, విద్యార్థినిలకు సమాజంలో బాలికల ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన, లింగ వివక్షత అనే అంశంపై వక్తృత్వపు పోటీ మరియు 8, 9వ.తరగతి లలో ప్రతిభావంతులైన విద్యార్థినులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు, మాట్లా డుతూ “ఒక విద్యావంతురాలైన బాలిక ఒక కుటుంబానికే కాదు, సమాజానికి వెలుగునిస్తుంది” కాబట్టి బాలికలందరూకూడా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, మాట్లా డుతూ ప్రభుత్వం బాలికలు కనిపించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఐసిడిఎస్ వసుం ధరమ్మ , సురేఖ రాణి, మాట్లాడుతూ ,ఒక్కో బాలిక సరోజినీనాయుడు, ఇందిరాగాంధీ, కల్పనా చావ్లా, పీవీ సింధు, కిరణ్ బేడీ,సావిత్రిబాయి,పూలే లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని అంత ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, వసుంధరమ్మ,సురేఖరాణి,ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు , కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ తులసి ,ఉపాధ్యాయులుకళావతి సుహాసిని శివ నారాయణ చెన్నయ్య విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# సొంత ఆదాయ వనరులు సమకూర్చుకోవడంపై సమీక్ష



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రతి పంచాయతీ నందు సొంత ఆదాయ వనరులు మాసకూర్చుకోవడం ఎలా అన్న దానిపై ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమాలు ముఖ్య అతిథిగా డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్ వల్లి హాజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు, పంచాయతీల నుండి సొంత ఆదాయ వనరులుసృష్టించుకోవడంవలన అభివృద్ధి వేగవంతంగా ఉంటుదని అన్నారు. సొంత ఆదాయ వనరులు సృష్టించుకోవడం కోసం ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానిఉపయోగింగిచుకొనిగ్రామపంచాయతీఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శిలు,సచివాలయంసిబ్బంది,ఎంపీడీవోసిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలతోపాటు పరిశుభ్రతకు పెద్దపీట

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత,పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు. శనివారం పంచాయతీలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుం దన్నారు. ప్రజల సైతం వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే పంచాయతీలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఓ యజ్ఞంలా నిర్వహిస్తున్నామన్నారు.ఇటీవల కురవంక పంచాయతీకి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం లభించిందని, ఈ పురస్కారమే పంచాయతీ ప్రగతికి నిదర్శనమన్నారు.పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే తన సంకల్పమన్నారు.అనంతరం స్వర్ణఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల, ఉపసర్పంచ్ నాగరాజు,వార్డు మెంబర్లు,పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజలకు తప్పని ఇబ్బందులు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట మున్సిపాలిటీ, 16వ వార్డు పరిధి, సుద్దగుంతలు వీధి చాలా లోతట్టు ప్రాంతం, గతములో వేసిన సిమెంట్ రోడ్డుల యందు అధికారుల పర్యవేక్షణ లోపల వలన రోడ్డు లెవెల్ సరిలేక ఎక్కడి కీ అక్కడే నీళ్లు రోడ్డుల పై ఆగిపోతున్నది, ఇలా రోడ్డు పై ఆగి ఉన్న నీరు వల్లన్న నీరూ దిగువకు పారక దుర్గంధంతో, దోమల లార్వాలతో ప్రజలు అనారోగ్యము గురి అయ్యి, చాలా ఇబ్బందులు పడుతున్నారని,కావున మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే వార్డులో పరిశీలించి రోడ్డు లెవల్ సరిచేసి తక్షణమే రోడ్డులు రిపేర్ చేసి నీళ్లు దిగువకు పారేల చర్యలు తీసుకొనిలాగునా స్థానిక ప్రజలు మునిసిపల్ సిబ్బంది కోరుతున్నారు.

# శ్రీ సాయిలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం నాడు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు,అధ్యాపకులుకలిసిమొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ, చెట్లు నాటడం వలన కలిగే పర్యావరణ ప్రయోజనాలను వివరించారు. పచ్చదనం పెరుగడం, శుద్ధమైన వాయువు లభించడం, కాలుష్య నివారణ, సమయానికి వర్షాలు పడటం, జీవవైవిధ్యం కాపాడ బడటం వంటి అంశాలు చెట్ల ద్వారా సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాల హితార్థం కోసం కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ చెట్లు నరికితే ఇక్కట్లు, చెట్లు ప్రగతికి మెట్లు అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానికి జీవం పోసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆక్సిజన్‌నిల్వలుపెరగాలంటేమనందరం పచ్చదనం పెంపొందించడంలోభాగస్వాములం కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, ఎన్ఎస్ఎస్ మెంబర్ పావని, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను స్వీకరించి, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన ప్రతిజ్ఞ చేసి, పచ్చని భూమి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అనే సందేశాన్ని నినదించారు.

# గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరం..

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం మద్దినాయనపల్లి పంచాయతీ ఎర్రంరెడ్డిగారిపల్లిలో శనివారం రాష్ట్రీయ గోకుల పథకం క్రింద పశుసంవర్ధక శాఖ పశు గణాభివృద్ధి సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరం మదనపల్లి ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాస్‌నాయుడు,సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,ములకలచెరువు మండలం పశువైద్యాధికారి డాక్టర్ నివేదిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాడి రైతులకు పశువుల పెంపకంలోని మెలకువలను దూడల పెంపకం గర్భకోసవ్యాధులు, ,పశువులకు పిడుగుల మందునుపిచికారిగురించి రైతులకు వివరించారు. అనంతరం చూలు కట్టని ఆవులను పరీక్షించి వాటికి తగిన చికిత్సలు అందించారు. రైతుల దూడలకు నట్టల నివారణ మందులు, పాడి ఆవులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బురకాయలకోట సహాయ సంచాలకులు డాక్టర్ కళ్యాణ్ వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి,పశువైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




# టపాసుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

– మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచనలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం మిషన్ కాంపౌండ్,టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి స్థానిక తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు.టపాసుల దుకాణదారులు ప్రభుత్వనిబంధనలుప్రకారంఅమ్మకాలు జరపాలని లేనిపక్షంలోకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టపాసాలు దుకాణ యజమానులు తీసుకోవాల్సినజాగ్రత్తలను పోలీసులు ఫైర్ అధికారులు పర్యవేక్షించాలని ఆయన కోరారు. మదనపల్లి డివిజన్‌ప్రజలకుముందుగాదీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ సందర్భంగా పిల్లలు టపాసులుపేల్చేసమయంలో పెద్దలు పర్యవేక్షించాలని సూచించారు.ప్రభుత్వ అనుమ తులు పొందిన లైసెన్స్ ఉన్న టపాసుల అంగళ్లు వద్దనే టపాసులుకొనుగోలుచేయాలనికోరారు. మదనపల్లి డివిజనులో 86 దుకాణాలు ఏర్పాటు చేశారని ఇందులో పాతవి 74 దుకాణాలతో పాటు కొత్తగా 12 మందికిఅనుమతులుఇవ్వడంజరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఫైర్ ఆఫీసర్ శివప్ప,వన్ టౌన్ ఎస్.ఐ శివకుమార్, మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# సర్పంచ్ కార్యదర్శులకు శిక్షణ

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుచరిద్దాం - ఎంపీడీవో శ్రీనివాసులు




**చిట్వేలి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు చిట్వేలి మండలంలోని 21 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చిట్వేలి ఎంపీడీవో శ్రీనివాసులు , ఏవో పద్మభూషణ్ రెడ్డి, తెలిపారు. శనివారం, మండల పరిషత్ సభ భవనంలో రెండు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో శ్రీనివాసులు, మాట్లాడుతూ రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని గ్రామపంచాయతీలో సొంత ఆదాయ వనరుల పెంపుపై ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి ఒక్కరూ ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేసే దిశగా పంచాయతీ కార్యదర్శులు సంబంధిత సిబ్బంది అందరూ కూడా పనిచేయాలని ఆయన సూచించారు. వనరులు సమకూర్చుకునే విధివిధానాలపై శిక్షణ కార్యక్రమంలో తెలపడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ నిధులు ఏ మార్గంలో పెంపొందించుకోవాలి విధివిధానాలపై రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన విధంగా నడుచుకుని గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

– ఎంపీడీవో అబ్దుల్ షుకూర్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండల సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం అనగా ఈనెల 29వతేదీనస్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ షుకూర్ శనివారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చించనున్నారన్నారు. అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## పీలేరు అగ్నిమాపక శాఖ పరిధిలో 36 బాణాసంచా విక్రయ దుకాణాలు

అధికారి భాస్కర్ రెడ్డి వెల్లడి



**పీలేరు మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగను పురస్కరించుకొని పీలేరు అగ్నిమాపక శాఖ పరిధిలో 36బాణాసంచా విక్రయ దుకాణాలు ఉన్నాయనిదుకాణదారులువాటిని అమ్ముకొనుటకు ప్రభుత్వపరంగా అనుమతులు ఉన్నాయని అధికారి భాస్కర్ రెడ్డి శనివారం తెలిపారు. పీలేరు మార్కెట్ కమిటీ ఆవరణం లో 20 దుకాణాలు, కలకడలో 6 దుకాణాలు, కె.వి పల్లి లో 4 దుకాణాలు , కలికిరిలో ఆరు దుకాణాలు ఉన్నాయని విక్రయదారులు ప్రమాదాలనివారణపైదుకాణానికిమరొకదుకాణానికిమధ్య మూడు అడుగుల దూరం ఉండాలని దుకాణం ముందర నీటితో నింపిన డ్రమ్ములు ఉంచాలని, ధూమపానం నిషేధం పాటించాలని ఆయన తెలిపారు. బాణసంచా వస్తువులు కొనుగోలుదారులు కొనుగోలు చేసి ఇండ్లలో చల్లని ప్రదేశాలలో ఉంచాలని చిన్నపిల్లలు వాటిని కాల్చేటప్పుడు పొడుగాటి అగరవత్తిని ఉపయోగించాలని చూడాలని తల్లిదండ్రులు దగ్గరుండి టపాకాయలు కాల్చించాలని , నూలు దుస్తులు ధరించాలని సూచించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

# ఒంటిమిట్ట స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర.మనందరి బాధ్యత

ఒంటిమిట్ట మండల హెడ్ క్వార్టర్‌లో సైకిల్ ర్యాలీ




**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగాపరిశుభ్రమైన గాలి అని థీమ్‌తో శనివారం ఒంటిమిట్ట పంచాయతీ పరిధిలో ఘనంగా సైకిల్ ర్యాలీ మరియు స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సచివాలయం ప్రాంగణం నుంచే విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి స్వచ్ఛతకు సంకేతంగా సైకిల్ ర్యాలీకి నాంది పలికారు. 'స్వచ్ఛ ఆంధ్ర – మనందరి బాధ్యత', 'పరిశుభ్రతే పరమో ధర్మః', 'స్వచ్ఛత మన భవిష్యత్తు' అంటూ నినాదాలతో ఊరంతా మారుమ్రోగింది. ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ‘‘స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత. ప్రభుత్వ పథకాల విజయానికి ప్రజల సహకారం అత్యవసరం. మన ఇల్లు, మన పల్లె, మన ఊరు పరిశుభ్రంగా ఉండేలా ప్రతివారూ కృషి చేయాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా తగిన విధంగా వేరు చేసి ఇవ్వాలి. పరిశుభ్రతతో పాటు ప్రజలలో బాధ్యతా భావం పెంపొందించడమే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యం’’ అని పేర్కొన్నారు. ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ‘‘స్వచ్ఛత మన భవిష్యత్తు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి మూలం. చిన్న పిల్లల నుంచే స్వచ్ఛతపై అవగాహన పెంపొందించాలి. పోలీసులు కూడా పరిశుభ్రతకు తోడ్పాటు అందించేందుకు ప్రజలతో కలిసి పనిచేస్తారు’’ అని తెలిపారు. ఎంఈఓ2 బ్రహ్మయ్య మాట్లాడుతూ ‘‘ఆరోగ్యానికి పరిశుభ్రమైన గాలి, శుభ్రమైన వాతావరణం తప్పనిసరి. పాఠశాలల నుంచే విద్యార్థులలో శుభ్రత సంస్కారం –పెంపొందిస్తే భవిష్యత్తు తరం ఆరోగ్యంగా ఉంటుంది. పరిశుభ్రత అనే విలువను విద్యలో భాగం చేయడం మన బాధ్యత’’ అన్నారు. ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ‘‘సైకిల్ వాడకం పెంచాలి. వాహనాల వల్ల కాలుష్యం అధికమవుతోంది. సైకిల్ వాడకం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది, కాలుష్యం తగ్గుతుంది. పంచాయతీ స్థాయిలో సైకిల్ వాడకం ప్రోత్సహించడానికి ప్రచారం కొనసాగిస్తాం’’ అని పేర్కొన్నారు. స్వచ్ఛత అనేది అలవాటు కాదు, అది జీవన విధానం కావాలి. అని ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత అన్నారు. సైకిల్ ర్యాలీకి విద్యార్థుల ఉత్సాహం : శ్రీ సాయి భారతి హైస్కూల్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ‘‘స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్ర’’, ‘‘మన ఊరు మన గౌరవం’’ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవాలయం వెనుక భాగంలో స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులు, అధికారులు కలిసి స్వచ్ఛత పట్ల ప్రతిజ్ఞ చేసి, పర్యావరణ రక్షణలో భాగస్వాములమయ్యారు. విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ పట్టణ ప్రజల ముందు ఆదర్శంగా నిలుస్తూ, కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకుఅరటిపండ్లుపంచారు. ఇది విద్యార్థులలో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కత్తి సుజాత, శ్రీ సాయి భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఏపీవో శివశంకర్ రెడ్డి, ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ శైలజ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాయచోటిలోని కిరణ్ అబ్బవరం అభిమానులు సందడి




**రాయచోటి,మేజర్ న్యూస్ :** రాయలసీమ కుర్రాడు, యూత్ లో మంచి గుర్తింపు తెచ్చుకుని మాస్ సినిమాలకు కేరోఫ్ అడ్రస్ గా నిలిచిన యువ హీరో ‘‘కిరణ్ అబ్బవరం’’ నటించినటువంటి కే ర్యాంప్ చిత్రం విడుదల సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి లోని ప్రసాద్ థియేటర్ వద్ద ఆయన అభిమానుల బాణా సంచాలు కాల్చి, కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారు అని కిరణ్ అబ్బవరం చిత్రాలు కుటుంబం మొత్తం కలిసి చూసేలా ఉంటాయనిఆయన అభిమానులు తెలిపారు. ఈ చిత్రంలో లవ్, కామెడీ ఎంటర్టైనర్ తో ఉంది అని దీనిని ప్రతి ఒక్కరూ వీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులుచలపతి,కౌశిక్,భాస్కర్ రెడ్డి, పుష్పవతి,వెంకటేష్ థియేటర్ మేనేజర్ రియాజ్ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

– ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ పిలుపు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** టమోటా మార్కెట్ యార్డును పరిశుభ్రంగా ఉంచుదామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ పేర్కొన్నారు. శనివారం ఏఎంసి కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామ్ రాయల్ మాట్లాడుతూ టమోటా మార్కెట్ యార్డ్ నందు నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెట్లను పెంచటం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగించ డం వలన కాలుష్యాన్నితగ్గించవచ్చునని,అప్పుడే కాలుష్య రహితఏపీగామార్చవచ్చునన్నారు. అలాగే సోలారు ను ఉపయోగించి విద్యుత్తును ఆదా చేసుకోవాలన్నారు. అదేవిధంగా మదనపల్లి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియ జేస్తూ,దీపావళి పండుగ గతంలో ఇంటిని పరిశుభ్రం చేసి ఇంటి ముందు మట్టి ప్రమిదలతో దీపాలు పెట్టి పూజ చేసి దీపావళి పండుగ జరుపుకొనే వారని,కానీ ప్రస్తుతం టపాసులు సాంప్రదాయం అయిపోయిందన్నారు. చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దలు వరకు అందరూ టపాసులు కాల్చి కాలుష్యాన్ని పెంచి వాతావరణాన్ని కాలుష్యంగా మార్చేస్తున్నారని,ఇలా కాకుండా మట్టి ప్రమిదలతో దీపాలు పెట్టి దీపావళి పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జగదీష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రోజూరు బాబు,మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేస్తున్నాం

– ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి స్పష్టం – మదనపల్లె నుండి బెంగళూరుకు అదనపు సర్వీసులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రయాణికుల శ్రేయస్సుకుఅధికప్రాధాన్యతనిస్తున్నామని ఏపీఎస్ ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మదనపల్లి నుండి ఎక్కువమంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు,అక్కడ స్థిరపడిన వారు,అనేక అవసరాల నిమిత్తం బెంగళూరుకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువయిందన్నారు. దీంతో చాలామంది ప్రైవేట్ బస్సులు,మరియు క్యాబులను ఆశ్రయించి ఇబ్బంది పడుతున్నారన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం రెగ్యులరుగా ఐదు సర్వీసులు నడుస్తున్నాయని వాటికి అదనంగా శని,ఆదివారాల్లో మదనపల్లె నుండి బెంగళూరుకు నాలుగు అదనపు సర్వీసులు, మదనపల్లె టూ వయా బి.కొత్తకోట–బెంగళూరుకు ఒక సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక మీదట రద్దీని బట్టి అదనపు సర్వీసులు పెంచుతామని,ఈ సదావకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సంపూర్ణ సహకారంతో ప్రయాణికుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి సహకారం మరువలేనిదన్నారు. ముమ్ముందు ఆర్టీసీని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఐదు మందిని అరెస్టు



**నందలూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు రాజంపేట ఎఎస్పి మనోజ్ కుమార్ హెగ్డే సూచనలు ప్రకారం, రాజంపేట రూరల్ సిఐ బి.వి రమణ మరియు నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి వారి సిబ్బంది , ఎర్ర చందనం టాస్క్ ఫోర్స్ తో కలసి 17 వ తేది మధ్యాహ్నం నందలూరు మండలం . ఎం. ఎం. పురం క్రాస్ రోడ్డు దగ్గర గల చాపల చిన్నయ్య పొలంకు ఉత్తరం వైపున గల కంప చెట్లలో 1.అవుల రవి కుమార్ (37) తండ్రి పేరు నారాయణ, 2.పొత్తపి పెంచలయ్య (48) తండ్రి పేరు పుల్లయ్య, 3.బండారు సందీప్(38) తండ్రి పేరు వెంకటేశ్వర్లు, 4. కనపర్తి వంశీ కృష్ణ (23) తండ్రి పేరు వెంకట సుబ్బయ్య, 5. ఇమ్మడి నాగరాజు(36) తండ్రి పేరు సుబ్బా రామయ్య ను ఐదు మందిని అదుపులోనికి తీసుకొని వారు అక్రమంగా అడవిలోనికి వెళ్లి ఎర్ర చందనం దుంగలను నరికిపై స్థలం ఉంచిన 20 ఎర్ర చందనం దుంగలను తీసుకొనిపోవడానికి ఇక్కడ ఉండగా పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పోలీసు సిబ్బంది సహాయంతో పట్టుకొని వారి వద్ద నుండి 20 ఎర్ర చందనం దుంగలను వాటి బరువు సుమారు 512.9 కేజీ వాటి విలువ సుమారు రూపాయలు 6,85,000/- ఉంటుంది. ఈ కేసును సంబంధించి ఇంకా కొంతమంది ముద్దాయిలు పరారీలో ఉన్నారు. 18 వ తేదీన నందలూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఎర్ర చందనం కోర్టు తిరుపతి కి పంపడం జరిగింది. ఈ కేసు లో ప్రతిభ కనబరిచిన రాజంపేట రూరల్ సి ఐ రమణను, నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి నీ, పోలీస్ సిబ్బంది నీ మరియు అన్నమయ్య జిల్లా ఎర్ర చందనం టాస్క్ సిబ్బందిని అన్నమయ్య జిల్లా ఎస్ పి అభినందించడం జరిగింది.



# లబ్ధిదారులకు సూర్య ఘర్ విద్యుత్‌తో ఉపశమనం.. ఏఈ సురేంద్ర

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో శనివారం విద్యుత్ వినియోగదారులు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా విద్యుత్ సమస్యలు అధిగమించాలని విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర సూచించారు.ఏవో థామస్ రాజా ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అధికారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎస్టి ద్వారా పొందే విద్యుత్ రాయితీపై ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంతో అధిక కరెంటు బిల్లుల నుండి



ఉపశమనం పొందుతూ మరియు నెలవారి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. అధిక కరెంటు బిల్లులు కడుతున్న గృహ యజమానులకు ఇదో సువర్ణ అవకాశమని లబ్ధిదారుల కు మారుమూల గ్రామాలలో అధికారులు అవగాహన కల్పించాలనిసూచించారు.సోలార్ ప్లాంట్ వేసుకునే ముందు సరైన వెండర్ను ఎంచుకోవాలని సూచించారు.సోలార్‌ప్లాంట్‌ప్రతినిధి మధూకర్ సూర్యఘర్ పథకంలోఏర్పాటుచేసుకునేసోలార్‌ప్లాంట్ విధానం, విద్యుత్తు రాయితీ తదితర అంశా లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, ఇంతియాజ్, శ్రీకాంత్, సివి రమణ, రాజశేఖర్, ప్రసాద్, హరి, సిబ్బంది భాస్కర్ , కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్భరంగా మారిన మదనపల్లి రోడ్ల పరిస్థితి



– మరమ్మత్తులు చేపట్టిన బహుజన యువసేన నాయకులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలోని మరియు నిమ్మనపల్లి రోడ్డు,బెంగళూరు రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది.దీంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు.వీటికి మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో మదనపల్లి – బెంగళూరు జాతీయ రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలను శనివారం బహుజన యువసేన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తున్నారు.?ఈ సందర్భంగా బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా మదనపల్లి సమీపంలోని ఈ రోడ్డు భాగం పూర్తిగా గుంతలమయమై,నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు.ఈ కారణంగా అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్రంగా గాయపడటం లేదా మృతి చెందడం జరుగుతోందన్నారు.ఈ సమస్యపై ప్రజల తరపున బహుజన యువసేన నాయకులు రోడ్లు,భవనాల శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ,ఎటువంటి స్పందన రాలేదన్నారు.దీంతో ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని,ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బహుజన యువసేన రంగంలోకి దిగింది.బహుజన యువసేన సభ్యులు సిమెంట్,కాంక్రీట్ మరియు జేసీబీ వంటి యంత్రాల సహాయంతో స్వయంగా రోడ్డు మరమ్మత్తు పనులుచేపట్టడం జరిగిందన్నారు.ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న ఆర్ అండ్ బి అధికారులు కనీసం రోడ్డు గుంతలను పూడ్చడానికి కూడా స్పందించకపోవడం దారుణమన్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడితే చూస్తూ ఊరుకోలేక, మా సొంత ఖర్చులతో,శ్రమతో ఈ మరమ్మత్తులు చేపట్టామన్నారు.తక్షణమే అధికారులు స్పందించి, రోడ్డును శాశ్వతంగా బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేదంటే,భవిష్యత్తులో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు జిలాని భాష,రెడ్డి శేఖర్,ఆది,వినయ్, హరికుమార్,బ్రహ్మ,శశి కుమార్,కర్ణ, సిద్ధమల్లు, జగదీష్,గంగ బాబు,ఎర్రబాబు పాల్గొన్నారు.



# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి : సిడిపిఓ భాగ్యమ్మ

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండలంలోని చౌడ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సిడిపిఓ భాగ్యమ్మ జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొనివిద్యార్థులతోసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికల నుద్దేశించి సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు.ప్రతి ఏడాది జనవరి 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవడం జర ుగుతుందన్నారు. బాలల హక్కులు, చట్టాల ప్రాముఖ్యతను, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించడానికి, ఆడపిల్లల హక్కులు, స్త్రీ విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి జాతీయ బాలికల దినోత్సవం జరపడంజరుగుతుందన్నారు.బాలికల చట్టపరమైన హక్కులు,విద్య,వైద్య సంరక్షణ, వివాహం మొదలైన వాటిపై అవగాహన అవసరమన్నారు. ఆడపిల్లలను కాపాడేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని,14 ఏళ్ల వరకు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్య బాలికల విద్యను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోషకా హార లోపం, అధిక నిరక్షరాస్యత, పేదరికం, శిశు మరణాలపై పోరాడేందుకు, గర్భిణీ స్త్రీలందరికీ ప్రసవానంతర సంరక్షణ అవసరమని, బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక నియమాలను రూపొందించి భవిష్యత్తును



మెరుగుపరుస్తుందని అన్నారు. బాలికలు ఉన్నత చదువులుచదివికుటుంబానికిదేశానికి గర్వకారణంగానిలవాలనితెలిపారు.ఈకార్యక్రమంలో అంగన్వాడిసూపర్వైజర్లుమౌలాబీ,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు మంగమ్మ, శారద, మారమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి





**రాజంపేట క్రైమ్ మేజర్‌న్యూస్ :** రాజంపేట – రాయచోటి రహదారి మార్గంలో శనివారం కూచువారిపల్లి పాల కేంద్రం వద్ద ఇద్దరు విద్యార్థులు బైక్ పై వస్తూ స్థంబాన్ని ఢీకొని ఒక విద్యార్థి మృతి చెందాడు. మరొక విద్యార్థికి గాయాలు అయ్యాయి. వివరాలలోకి వెళితే మృతుని స్నేహితుడు బైక్ నడుపుతుండగా మార్గం మధ్యలో మహేంద్ర బైక్ నేను నడుపుతా అని వారిచ్చి బైక్ తీసుకొని నడపడంతో ప్రమాదం. మృతుడికి వాహనం నడపడం సరిగా రాదని మృతుని స్నేహితులు తెలిపారు.మృతుడు నంద్యాల (జిల్లా) కోవెలకుంట్లకు చెందిన మహేంద్రగా గుర్తించారు. బోయినపల్లి అన్నమాచార్య కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం సిఎస్ఈ చదువుతున్నాడు. విద్యార్థులు ఉదయం కళాశాల నుంచి బాలరాజు పల్లె బ్రిడ్జి వద్దకు ఫోటోలు చిత్రీకరణ కోసం వెళ్లి వస్తూ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదానికి అతివేగమే కారణం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

# జీఎస్టీ గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శనివారం జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం విద్యార్థులచే శోభాయాత్ర నిర్వహించారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన కళాశాలకు చెందిన వృక్ష శాస్త్ర అధ్యాపకులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. రాజంపేట డిప్యూటీ డిఈఓ ఎల్. నాగయ్య, మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. గూడ్స్ అండ్ సర్వీస్ టాక్సెస్ (వస్తువులు మరియు సేవల పై పన్ను) గురించి విపులంగా విద్యార్థులకు వివరించారు.ఏ వస్తువు కొనుగోలు చేసినా, ఏ సేవలు ప్రభుత్వం ద్వారా పొందుతున్నామో దానికి ఏ మేరకు పన్ను చెల్లించాల అనే విషయంపై అందరికీ చక్కగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొంటుముక్కల వెంకటరమణ, మస్తాన్, రాజేంద్ర, సంపత్ పవన్ కుమార్, దీపాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు తూము లీకేజీని అరికట్టిన నీటి సంఘం నాయకులు





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:**నగరపంచాయతీ సమీపంలోని బయగానిచెరువు తూముకులీకేజీఏర్పడింది.దీంతోశనివారంరైతులు,నీటిసంఘం ఉపాధ్యక్షులు మద్దేపల్లి శంకర,రైతులు తలారి రవి,బాలాజి తదితరులు వారి సొంత నిధులతో అందురు కలిసి తూము చుట్టు ఉన్న ముళ్ల కంపలను తొలగించి లీకేజీని ఆపేశారు.చెరువు కింద పొలం ఉన్న రైతులు ఇబ్బంది పడుతున్నందున, లికేజీని ఆపే చర్యలు చేపట్టారు.నీటిని వృధా కాకుండా తమ లక్ష్యమన్నారు.నీటి వృధా భవిష్యత్తు తరాలకు ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు.

# యర్రంశెట్టి హరి రాయల్ మద్దతుగా కువైట్ జనసేన





**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** జనసేవపార్టీ కువైట్ రధసారధి యర్రం శెట్టి హరి రాయల్ మద్దతుగా పెద్ద ఎత్తున కువైట్ జన సైనికులు మద్దతు అందిస్తున్నారు. శుక్రవారంఎంతో ప్రతిష్టాత్మకంగా వైకోట జనసేన యువత ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన పార్టీ కువైట్ టీమ్ సభ్యుల సమావేశం లో అలాగే ఆత్మీయ సమావేశంలో పెద్ద ఎత్తున ప్రేమాభిమానాలు చూపించి ఘనంగా సన్మానించిన వైకోట యువతకు,గ్రామ పెద్దలకు, జనసైనికులకు ప్రతిఒక్కరికి యర్రం శెట్టి హరి ప్రత్యేక శిరస్సువంచికృతజ్ఞతబినందాలు మన స్ఫూర్తిగా తెలియజేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూనాపై చూపిన అభిమానం ఎల్లప్పుడూ నా గుండెల్లో ఉంచుకుంటాననీ, మీయువతకు మీ గ్రామంలో జరిగే ఏ కార్యక్రమం అయిన ఎల్లప్పుడూ నా శక్తికి మించి ఏ అవసరానికైనా ముందుటానుఅని జనసేన పార్టీ కువైట్ అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబురాయల్ తెలియజేశారు.



# తహసీల్దార్ కార్యాలయంలో నగల వ్యాపారం

– ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వ్యాపారితో చర్చలు – ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



**వీరబల్లి మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఏకంగా తహసిల్దార్ కార్యాలయంలో నగల వ్యాపారం చేస్తున్నారు... ఇదెక్కడో కాదువీరబల్లి మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం. తహసిల్దార్ కార్యాలయం వ్యాపార కేంద్రంగా మారింది. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఏకంగా మండల తహసిల్దార్ ఖాజాభిసిబ్బందితోకలిసితహసిల్దార్ కార్యాలయం లో నగల వ్యాపారం,నగల వ్యాపారం గురించి ఏకంగా తన ఛాంబర్ లోనే వ్యాపారస్థుడితో చర్చించడం చర్చనీయాంశమైంది. ఇదే అంశం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ప్రజలు బయట గంటల తరబడి వేచి చూస్తుండగా వారి సమస్యలుపక్కనపెట్టికార్యాలయం లోపల ఛాంబర్ లో వ్యాపారిస్తుడిని కూర్చోబెట్టి టేబుల్ మీద నగలన్నీ వరుసగా పెట్టి ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ బేరాలు మాట్లాడడం జరిగింది. కార్యాలయంలో తహసిల్దార్ వ్యాపారస్థుడితో జరిగిన నగల వ్యాపార చర్చల గురించి అక్కడకు వచ్చిన ప్రజలలో ఒకరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో పరుగులు తీస్తోంది. గంటల తరబడి తహసిల్దార్ వ్యాపార చర్చలు జరపడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది తహసిల్దార్ కార్యాలయం లాగా కాకుండా వ్యాపార కేంద్రంగా కనిపిస్తోందని మండలంలో చర్చనీయాంశంగా మారింది.





## టపాసుల దుకాణాలను తనిఖీ చేసిన తహశీల్దార్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని బాణసంచా దుకాణదారులుఫైర్‌సేఫ్టీఅప్రమత్తంగాఉండాలని తహశీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం ఆయన తంబళ్లపల్లెలో టపాసులు దుకాణాన్ని పరిశీలించి లైసెన్సు, భద్రత చర్యలపై ఆరా తీశారు. దుకాణం వద్ద ఫైర్ సేఫ్టీకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దుకాణం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు పాటించాలన్నారు. ఆయన వెంట వీఆర్వో నాగరాజు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# విధేయతకు పట్టం కట్టిన తెలుగుదేశం అధిష్టానం

– ములకలచెరువు (సోంపల్లి) పిఏసిఎస్ చైర్మనుగా గుత్తికొండ త్యాగరాజు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** విధేయతకు తెలుగుదేశంపార్టీఅధిష్టానంపట్టంకట్టింది. తంబళ్ల పల్లి నియోజకవర్గం, ములకలచెరువు (సోంపల్లి) పిఏసిఎస్ చైర్మనుగా టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి,సీనియర్ నాయకులు గుత్తికొండ త్యాగరాజును నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మండల కన్వీనరుగా పనిచేసిన గుత్తికొండ త్యాగరాజు పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాడు. పార్టీకి విధేయుడుగా, నమ్మకస్తుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయనను ప్రభుత్వంసింగిల్విండోఅధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గుత్తికొండ త్యాగరాజు పార్టీకి చేసిన సేవలకు తగిన ప్రతిఫలం లభించిందన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం గుత్తికొండ త్యాగరాజుమాట్లాడుతూ(సోంపల్లి)పిఏసిఎస్ చైర్మనుగా తనను నియమించడం ఆనందంగా ఉందన్నారు. తనకుఅప్పగించిన సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తనకు పదవి కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రిలోకేష్,టీడీపీరాష్ట్రఅధ్యక్షులుపల్లా శ్రీనివాసరావు,మంత్రి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజుకి,పార్టీ పరిశీలకులు దినేష్ రెడ్డికి సహకరించినపార్టీనాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.



## చెట్లను పెంచడం మనందరి బాధ్యత

ఎంపీడీవో జోహార్ బాబు



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** చెట్లను పెంచడం మనందరి బాధ్యత అని మండల అభివృద్ధి ఎంపీడీవో జోహార్ బాబు తెలిపారు శనివారం నాడు స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్య ఆవరణంలో చెట్లునాటేకార్యక్రమంలోపాల్గొనిమాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని దాని ద్వారా స్వచ్ఛమైన గాలి మన అందరి ఆరోగ్యానికి మంచిదన్నారు అలాగే కాలుష్య రహిత వాహనాలను ఉపయోగించాలన్నారు అనంతరం ర్యాలీగావెళ్లిబస్టాండ్ఆవరణంలో మానవహారం ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.వెలుగు ఏపీఎం ఖాదర్ వలీ,హౌసింగ్ఏఈ వెంకటేష్ఈఓపీర్డివరప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,డ్వాక్రాసంఘాలమహిళలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ అనుకూల దీపావళి పై పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పర్యావరణ అనుకూల దీపావళి పై పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని, దీపావళి పండుగ సందర్భంగా ఇష్టమైన వారికి ఇచ్చే కానుకలు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే ప్రతిభా పరీక్షలు:వల్లూరు జయన్న



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే చెకిముకి పరీక్షలు తోడ్పడుతాయని మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వల్లూరు జయన్న అన్నారు. శనివారం వారు పాఠశాలలోఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతు విద్యార్థులలో సమాజంలో జరిగే సంఘటనల పట్ల చుట్టూ ఉండే పరిసరాల పట్ల సరైన అవగాహనను శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం తద్వారా వాళ్లు సకారత్మకంగా ఆలోచించేటట్లుగావిచక్షణసృజనాత్మకతను పెంపొందించుకొనేటట్లుగా తోడ్పాటు నివ్వడమే చెకుముకి విజ్ఞాన శాస్త్ర ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తు న్నట్లు తెలియజేశారు. అనంతరం చెకుముకి ప్రతిభా పరీక్షల ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

